తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
19 అక్టోబర్ 2025
పేజీలు : 8




# బీసీ సంఘాల బంద్ సక్సెస్

వార్తా లోపలి పేజీలో

దీపావళి పండుగ సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న

# శ్రీ మహాశక్తి దేవాలయం



**○ఆకర్షణీయ విద్యుత్ కాంతులు , పూల అలంకరణలతో కనువిందు చేసేలా శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణం లో శరవేగంగా ఏర్పాట్లు ○19న ధన త్రయోదశి , 20న నరక చతుర్దశి , దీపావళి పండుగ ○ అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ (పురాణం) ప్రవచనములు ○దీపావళి వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి):** దీపావళి పర్వదిన మహోత్సవానికి కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శరవేగంగా ముస్తాబవుతుంది. శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల కొలువుదీరిన మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి పండుగ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే దీపావళి పర్వదిన మహోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణం ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి పర్వదిన మహోత్సవ వేడుకల్లో భాగంగా 19వ తేదీ ఆదివారం రోజున ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లకు నానాలతో పూజ, పుష్పాభిషేకం, రాత్రి 7.30 గంటల నుండి అమ్మవార్లకు మహాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం , 20 తేదీ సోమవారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండుగ సందర్భంగా ఉదయం 8 గంటలకు అమ్మవార్లకు మహాహారతి, ఉదయం 9 గంటలకు లక్ష్మి కుబేర హోమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**భక్తులకు కొంగుబంగారం**

**... కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు**

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులనే భక్తుల విశ్వాసం. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఇటీవల జరిగిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా , లక్షలాది భక్తుల రాక సందడితో కన్నుల పండుగగా కొనసాగాయి. అలాగే దీపావళి పర్వదిన వేడుకల్లో శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి దర్శనం శుభం, లక్ష్మీప్రదం అయినందున సమస్త హిందూ బంధువులందరూ దీపావళి పర్వదిన మహోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ ప్రవచనములు

పవిత్ర కార్తీక మాస పంచపర్వాలలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండీ పౌరాణిక ప్రవర, ప్రవచన చక్రవర్తి, వేదమూర్తులు శ్రీ మల్లాది చంద్రకర శాస్త్రి ప్రియశిష్యులు బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే మహాశక్తి దేవాలయంలో శ్రీ శివ వైభవం (పురాణం) పై ప్రవచనములు జరగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగరని కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు

### డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య



**మంథని, (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బందు పిలుపుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు ప్రజలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాల్గొన్నారని తెలిపారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు అని అన్నారు. కుల సర్వే చేశాం..జీవో ఇచ్చాం.. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం.. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికల నిర్ణయం తీసుకుంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలగోని కుమార్ గౌడ్, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు



**మంథని, (జనంసాక్షి) :** బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం సాధించడం లక్ష్యంగా తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఇందులో భాగంగా మంథని పట్టణంలో, మండలంలో బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీసీల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, బిసి సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు మాచేడి రవితేజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బానయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోట్కారి కిషన్ జి, గుంటుపల్లి సమ్మయ్య తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియులో భారీ చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**కామారెడ్డి మున్సిపల్ జిల్లా కేంద్రం లో కందరపు రాజనర్సు రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో మున్సిపల్ వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు ఏఐటియుసి నుండి తన మాతృ సంస్థ అయిన సిఐటియు లోకి సుమారు 100 మందికార్మికులు శనివారం చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు పోరాటలకు.కార్మికుల కోసం అలుపు ఎరగని పోరాటాలను చూసి ఆకార్సితులమై మాకు సిఐటియు ద్వారా మా నాయమైన హక్కులు సాధించుకుంటామని వాటర్ వార్క్స్ కార్మికులకు నెలకు 4సెలవులు సంవస్రరానికి 15 క్యాజువలు సెలవులు ఇవ్వాలి పండుగ సెలువులు సంపులవద్ద చేసే పనిసేసే కార్మికులకు 8గంటల పని అమలు చేయాలి లేదా ఓటి కట్టియివ్వాలి సంవత్సరానికి రెండు జతల క్వాలిటి తో కూడిన బట్టలు సబ్బులు నూనెలు రేణుకోట్స్ ఇవ్వాలి బకాయి పిఎఫ్ డబ్బులు కార్మికుల అకౌంట్లో జామచేయాలని, జామకాకుంటే దీపావళి పండుగ తర్వాత ఏరోజు అయిన ఈపీఎఫ్ కార్యాలయం ముట్టడిస్తామని ఈ ఎస్ ఐ అస్పటల్ జిల్ల కేంద్రములో ఏర్పాటు అయేవిదంగా. ఎమ్మెల్యే.తో ప్రభుత్వం తో మరియు జిల్ల కలెక్టర్లు గార్లు చొరవ తీసుకోని ఈఎస్ఐ ఆస్పటల్ బీద కార్మిలకు నిర్మించాలని కోరుచున్నానము వాటర్ వర్క్స్ స్ట్రీట్ లైట్. కార్మిలకు కేటగిరి వేతనాలు అందరికి అమలు చేయాలి తదితర నాయమైన డిమాండ్లు పరిస్కారం ఆయె విధంగా కమిషనర్ న్యాయం చేయాలనీ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరస్తున్నాము ఈ కార్యకములో మహిబూబ్ జిల్ల ప్రధాన కార్యదశి, ప్రభాకర్, ప్రభు, వీరయ్య పాల్గొన్నారు శనివారం జాయిన్ శ్రీను.ధర్మ,. సంజీవ్ భాస్కర్ అజయ్ నవీన్.కలిమ్. రాజు, మహమూద్ బాలయ్య, రాజయ్య, శ్రీను, సిహెచ్ రాజు, రంజిత్, మరియు అధిక సంఖ్యలో కార్మికులు చేరికలు జరిగాయి.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్



**మంథని, (జనంసాక్షి) :** జనాభాలో నీవెంతో.. మా వాటా అంత ఉండాలనే సంకల్పంతో. హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ ఆచరణలో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని.. బీసీ రిజర్వేషన్ల సాధన మాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ తో... బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ.. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో ఈ బంద్ కార్యక్రమం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బిజెపి మండల పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బంధు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో.. పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ అడ్డరోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నా– రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జై బీసీ.. జై జై బీసీ.. జనాభాలో మేమెంతో.. మా వాటా అంతే.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించేది లేదంటూ పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు. అలాగే మండల కేంద్రం కమాన్ పూర్ తో పాటు మండలంలోని జూలపల్లి, గుండారం, సిద్ధిపల్లెలతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి మండల అధ్యక్షులు సతీష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలు దాసరి సాయికుమార్, సిద్ది పల్లె మాజీ ఉపసర్పంచ్ జాబు సతీష్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, పల్లె నారాయణ యాదవ్, పెండ్లి నారాయణ, సుధాకర్, కొయ్యడ రవి, బోయిని బాలకృష్ణ, ఎలబోయిన రామ్మూర్తి, నడిగట్టు సంపత్, పొట్ల సతీష్, కమ్మ గోని భాస్కర్, మానుక ఓదెలు, మిట్ట సందీప్, బిజెపి నాయకులు బర్ల సదయ్య, కొమ్ము శ్రీనివాస్, మోరే ప్రశాంత్, పెద్దపల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ విజయ యాత్రకు స్వాగతం పలకండి

### భాజపా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి)**సనాతన ధర్మ పరిరక్షణలో శంకరాచార్యుల పాత్ర అపారమైనదని భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన శంకరమఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వేములవాడకు వస్తున్న సందర్భంగా వారికి పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలకాలన్నారు.దేశమంతటా సనాతన సంస్కృతిని నిలబెట్టేందుకు ఆది శంకరాచార్యులు స్థాపించిన నాలుగు మఠాలు నేటికీ భారత దేశంలో ఆధ్యాత్మిక దిశగా దిక్సూచిలా నిలుస్తున్నాయన్నారు.వేములవాడలోని శంకరమఠం కూడా ఈ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం స్థాపించబడిన ఈ మఠాన్ని పరిశీలించేందుకు, ప్రస్తుత శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి స్వామి నేడు సాయంత్రం వేములవాడకు వస్తున్నారన్నారు.స్వామివారి పర్యటనలో భాగంగా, శంకరమఠంలోని కలశ ప్రతిష్ఠ మరియు రాజన్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తారన్నారు. కులాలు,వర్గాలకుఅతీతంగా అందరికీ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించే ఈ మఠం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.సనాతన ధర్మాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలను ఖండిస్తూ సమాజంలో ఏ వర్గానికీ ఏ కులానికీ తేడా లేకుండా అందరూ మఠంలో సమానులేనని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలను పిలుపునిస్తూ శృంగేరి పీఠాధిపతుల ఆశీస్సులు పొందడానికి అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అయన వెంట బ్రాహ్మణ సంఘ గౌరవ అధ్యక్షులు నమలికొండ ఉమేష్ శర్మ, బ్రాహ్మణ సంఘం బాద్యులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**రాష్ట్రంలో మొదటిసారిగా 428 యూనిట్ల రక్తాన్ని సేకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం యొక్క ఉద్దేశం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలని మరియు పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని,రక్తదానం చేసిన వారందరికీ హెల్మెట్లను అందజేశామని రక్తదానం పైన అవగాహననే కాకుండా,ట్రాఫిక్ నిబంధనలను పైన అవగాహన కల్పించడం జరిగింది.దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో 428 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో రక్తాన్ని ఏ పోలీస్ స్టేషన్లో సేకరించడం జరగలేదని ఇదే ప్రథమమని,దీనికి ఎంతగానో సహకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ కు,పోలీసు సిబ్బందికి,హెల్మెట్లను,అన్నదానానికి సహకరించిన దాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ, ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు శైలేందర్ లు పాల్గొనడం జరిగింది.

# బిసి జేఏసీ బంద్‌కు అన్ని పార్టీల మద్దతు

## మరి బీసీ రిజర్వేషన్ల అమలుకు ఏ పార్టీ అడ్డు రిజర్వేషన్ల అమలుపై ఎవరి వాదన వారిదే



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి).** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. రిజర్వేషన్లు 50 శాతానికి మించోద్దని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన క్రమంలో బీసీ సంఘాలు జేఏసీ ఇచ్చిన బందులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో సహా ఇతర రాజకీయ పార్టీలు బందులో పాల్గొన్నాయి.అయితే బిసి రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు తెలుపుతున్నప్పుడు రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది ఏ రాజకీయ పార్టీ అన్న ప్రశ్న ప్రజల్లో మొదలైంది. రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలు తమ వాదనే కరెక్ట్ అన్న విధంగా వ్యవహరిస్తున్నారు.రిజర్వేషన్ల అమల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేంద్రంలోని బిజెపిపై , కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ విమర్శలు చేసుకుంటున్నాయి. బీసీల రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్, భాజపాలకు చిత్తశుద్ధి లేదంటూ బిఆర్ఎస్ పేర్కొంటుంది.జనాభా ప్రాతిపదికన తమకు రిజర్వేషన్ ఫలాలు దక్కాలంటూ బీసీ సంఘాలు గత కొంతకాలంగా నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నాయి. బీసీలను రాజకీయ ఓటర్లుగా కాకుండా వారి హక్కులను వారికి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి.గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో తీసుకురాగా హైకోర్టులో చుక్క ఎదురయింది.దీనిపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ వేయగా 50 శాతానికి రిజర్వేషన్లు మించకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించుకోవచ్చు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాంగ్రెస్ పంపిన జీవో,ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర కొంతకాలం పెండింగ్లో ఉండగా అనంతరం తదుపరి ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపారు.అయితే సుప్రీంకోర్టు 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండరాదన్న నేపథ్యంలో జీవోపై ఇటు గవర్నర్ అటు రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉండదని స్పష్టం అవుతుంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చొరవ తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం లభించదని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే బీసీల రిజర్వేషన్లు సరిగా జరగలేదని పలువురు భాజపా నాయకులు ఇప్పటికే పలు సందర్భాల్లో తెలుపుతూ వచ్చారు. బంద్ క్రమంలో రాజన్న సీరిసిల్ల జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే అంకితమయ్యాయి.వ్యాపార వాణిజ్య సముదాయాలు పాఠశాలలో తెరుచుకోలేదు. ఏది ఏమైనా బీసీ రిజర్వేషన్లు రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.

## మెగా రక్తదాన శిబిరం ఘనవిజయం సమాజ దాతృత్వానికి నిదర్శనం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)**2025: జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో శనివారం మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మదన్ మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదని. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్తదానంలో పాల్గొంటే, అత్యవసర పరిస్థితుల్లో ఎన్నో ప్రాణాలను కాపాడగలమని ప్రజలను రక్తదానానికి . రక్తదానం ఒక గొప్ప మానవతా కర్తవ్యమేకాక, సమాజంలో సానుభూతి మరియు ఐక్యతకు చిహ్నం. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతను, ప్రజలను స్ఫూర్తిపరుస్తాయి. జిల్లాలో ప్రతి వ్యక్తి రక్తదానం చేయగలిగితే, ఏ ఒక్క రోగి రక్తం కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి. శ్రీపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ యం. రాజన్న, వైస్ ఛైర్మన్ ఏ. నాగరాజు గౌడ్, జిల్లా కరస్పాండెంట్ డా. పి.వి. నర్సింహా, మత్స్య శాఖ సిబ్బంది, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 40 మంది ఉత్సాహంగా రక్తదానం చేశారు.యెల్లారెడ్డి మండలం భిక్నూర్ గ్రామానికి చెందిన మత్స్యకారులు కూడా పాల్గొనడం విశేషం. జిల్లావ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపడం వలన రక్త యూనిట్ల సేకరణ గణనీయంగా జరిగింది.జిల్లా మత్స్యకార అధికారి పి. శ్రీపతి , రెడ్ క్రాస్ సొసైటీ తరపున కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరం సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

## కస్తూర్బా పాఠశాలలో వంట సహాయకురాలు కొరకు దరఖాస్తు ఆహ్వానం

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 18 జనం సాక్షి.** ..మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో వంట సహాయకురాలు కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..వంట సహాయకురాలు కనీసం పదవ తరగతి చదివి ఉండాలని వయసు 21 సంవత్సరాలు పైబడి ఉండాలని మెను ప్రకారం 200 మంది విద్యార్థులకు వంట చేయాలని తెలిపారు .దరఖాస్తు పత్రంతోపాటు విద్యాఅర్హత సర్టిఫికెట్ జిరాక్స్ ఆధార్ కార్డు ఫోటో జతపరిచి తేదీ 22 వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో సమర్పించాలని స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.

## కామారెడ్డి , బీసీ జేఏసీ శనివారం నిర్వహించిన బంద్‌లో పాల్గొన్న పలు సంఘాల నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**బీసీ సంఘాల నాయకులు తో పాటు బహుజన లెఫ్ట్ పార్టీ,బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు, శనివారం కామారెడ్డి లో బీసీ జేఏసీ 42%రిజర్వేషన్లుభారత రాజ్యం 9,వ షెడ్యూల్లో పొందుపర్చలని,ఇచ్చి బంద్ లో ఉదయం,5,గంటల నుండి, బిఎల్ఎఫ్,రాష్ట్ర నాయకులు, బి ఎల్ పి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, బీసీ,కులాల పేద రేషన్ రాష్ట్ర నాయకులు, వడ్ల సాయి కృష్ణ, బీ డీ ఎస్ ఎఫ్,కామారెడ్డి జిల్లా నాయకులు, చౌకి ప్రసాద్, పి ఎల్ టి యు,కామారెడ్డి జిల్లా నాయకులు, నివాస్,బహుజన లెఫ్ట్ మహిళ సంఘం,జిల్లా అధ్యక్షురాలు, స్వప్న, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, గంగమణీ, లక్ష్మీ , బిసి,సంక్షేమ సంఘం అధ్యక్షులు, సాప శివ రాములు,కొత్త పల్లి మల్లన్న బిసి ఐక్య వేదిక నాయకులు, సిద్దిరాములు, బిసి తెలంగాణ ఉద్యమ నాయకులు, వేణు గోపాల్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు, మురళిదర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, క్తైలాస్‌శ్రీ నివాస్,బి,ఆర్,యస్,నాయకులు,పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేట్ మండలంలో బీసీ బంద్ విజయవంతం



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 18 జనం సాక్షి...**బీసీ సంఘాల పిలుపు మేరకు నాగిరెడ్డిపేట మండల కేంద్రంతో పాటు మండలంలో పూర్తిగా బీసీ బంద్ విజయవంతమైంది.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు మండల కేంద్రంలోని హైదరాబాద్ బోధన్ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టాయి.దీంట్లో భాగంగా మండల కేంద్రంలోని వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు.ప్రైవేట్ ప్రభుత్వ విద్యాసంస్థలు కూడా పూర్తిగా మూతపడ్డాయి.బీసీ సంఘ నాయకులు కార్యకర్తలు బందు విజయవంతం చేశారు.జై బిజెపి అంటూ ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు తగిన హక్కులు ఇవ్వాలని స్థానిక సంస్థ ఎన్నికలు సరైన రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ..బీసీవర్గాల రాజ్యాంగ హక్కులు కాపాడే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ప్రభుత్వం వెంటనే సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని హెచ్చరించారు.బందు కార్యక్రమంతో నాగిరెడ్డిపేట మండలం కేంద్రంలో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.బందు ప్రశాంత వాతావరణంలో ముగిసింది.కాంగ్రెస్ ప్రతిపక్ష టిఆర్ఎస్ బిజెపి అన్ని పార్టీలు సపోర్టు చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బందులో పాల్గొన్న జన సమితి నేతలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భం గా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాల్గొన్న తెలంగాణ జన సమితి ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుటుంబాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ సమితి బీ సీ రిజర్వేషన్స్ 42% సాధించాలని శనివారం బీసీ జే ఏ సి తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపు నిచ్చినందున కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో ఉదయం నాలుగు గంటలకే స్థానిక బస్ డిపో వెళ్లి బస్సులను నిలిపివేయడం జరిగింది దీంతో ప్రజారవాణా వ్యవస్థ స్తంబించింది ఆ తర్వాత బీసీ నాయకులు అంతా కలిసి బస్టాండ్ ముందు కూర్చొని బీసీ నినాదాలతో ఆందోళన చేస్తూ ద్విచక్ర వాహనాలపై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ పలు దుకాణ సముదాయాలను ప్రభుత్వ విద్యాసంస్థలనుబంద్ చేయించడం జరిగింది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక నిజాంసాగర్ చౌరస్తాకు వెళ్లి మానవహారం గా ఏర్పడి 20 నిమిషాల పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల బిసి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, సంజు, రాజు, ఫుల్ సింగ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## బీసీ బందు సంపూర్ణం అన్ని పార్టీల నాయకులు బందులో పాల్గొన్నారు



**రుద్రంగి అక్టోబర్ 18 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు రుద్రంగి మండల కేంద్రంతో పాటు ఉమ్మడి మానాలలో పలు దుకాణాలు హెూటల్లు కళాశాలలు స్కూళ్లు స్వచ్ఛందంగా మూసివేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి ఆధ్వర్యంలో నాయకులు బిసి బందులో పాల్గొన్నారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ పక్షాన సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి నాయకులు బీసీ బందులో పాల్గొన్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాల వెంకటేష్, మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు ఆధ్వర్యంలో బీసీ బందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ దయ్యాల నారాయణ తో పాటు అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కామారెడ్డిలో బంద్ పాక్షికం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్ అమలును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ, దీని వెనుక ప్రధాన రాజకీయ పార్టీ హస్తం ఉందని ఆరోపిస్తూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో బంద్ పాక్షికంగా జరిగింది. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పలు సంగాల నాయకులు ఉదయం నుండే బస్ స్టేషన్ ముందు అడ్డంగా కూర్చుని బస్సులను బయటకు రానీయకుండా తెలిపారు. కేవలం బీసీలే కాకుండా ఎస్సీ ఎస్ టి మైనారిటీ నాయకులు సైతం పాల్గొన్నారు. ఒకరోజు ముందుగానే ప్రైవేట్ కళాశాలకు, పాఠశాలలకు బంద్ సందర్భంగా సెలవు ప్రకటించారు. అంతేకాకుండా కామర్స్ అండ్ ఛాంబర్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సినిమా థియేటర్స్, పలు దుకాణాల సముదాయాలు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. బీసీ జేఏసీ నిర్వహించిన బంధు సాయంత్రం వరకు కొనసాగలేదు. పలు దుకాణాల యజమానులు రెండు గంటల ప్రాంతంలో తెరవడం జరిగి ంది. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండే దుకాణాలు మూసి వేయిస్తూ ద్విచక్ర వాహనా లపై ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించ కపోతే అతి తొందరలోనే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలకు అతీతంగా అన్ని పార్టీల బిసి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సై...కేంద్రంలోని నై

## బిజెపి,బీఆర్ఎస్ వైఖరి ప్రజలకు చెప్పాలి

## రెండు నాలుకల ధోరణిపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి)**బీసీ సంఘాల రిజర్వేషన్లు అమలు చేయాలంటూ బిసి జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా శనివారం వేకువ జామున వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున ఆర్టీసీ డిపో ముందు బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేక పోతున్నారని అయన ప్రశ్నించారు. బిజెపి ఎంపీలు ఇక్కడ సై అంటునే, డిల్లీలో నై అంటున్నారని, రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వకుండా యు టర్న్ తీసుకుంటున్నారన్నారు. బీసీ బిడ్డల నోటీ వద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దన్నారు. డిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ సంఘాల ధర్నాకు బిఆర్ఎస్ నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేక పోయారని,బిల్లుకు మద్దతుగా బీజేపీ,బిఆర్ఎస్ వ్యతిరేకంగా మాట్లాడాలేక పోతున్నారన్నారు. ఇప్పటికైనా వారు బిల్లుకు అనుకూలంగా మాట్లాడాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపీఎం నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకులు రాష్ట్రంలో బిసి బిల్లుకు మద్దతు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం వద్ద బిసి బిల్లుపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు ఇప్పటికైనా రాష్ట్రంలోని ఎనిమిది మంది బిజెపి ఎంపీలు బీసీ బిల్లు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి బిల్లును అమలు చేయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి దుకాణాలు బందు చేసి బీసీ బిల్లుకు మద్దతు తెలుపాలంటూ నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

## బిమాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సా గౌడ్

**గంభీరావుపేట అక్టోబర్ 18 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ లో 10 ఏండ్ల గా కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న తుమ్మల రమేష్, తండ్రి శంకర్,(40 ) వెంకటాద్రి చెరువు లో మంచినీటి బావి బోరు మోటర్ రిపేరు వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు, నీటి లో మృతి చెందగా వారి కుటుంబాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి, మల్లుగారి నర్సా గౌడ్ పరామర్శించి , వారికి 50 బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. భవిష్యత్తులో అతని కుటుంబానికి అండగా ఉంటామని, తెలిపారు మృతుని భార్య పిల్లలను మనోధైర్యాన్ని కల్పించారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, వారి కుటుంబ సభ్యులు, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు

# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం




## బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్

**రుద్రంగి అక్టోబర్ 18 (జనం సాక్షి)**బీసీ సంఘాలు,బీసీ జేఏసీ ,బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ఆద్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో బీసీ బంద్ చేయగా,స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు,విద్య సంస్థలు,కళాశాల లు బంద్ పాటించి మద్దతు తెలిపారని అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అమలు సాధ్యం కాని 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీ లను మోసం చేసిందని, జీవో 9 తో చట్ట బద్దత కాదు అని తెలిసిన బీసీ లను మోసం చేయటానికే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని, బీసీ ల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే దానికి చట్ట బద్దత కల్పించి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అని,కోర్ట్ లో ఆగిపోయిన రిజర్వేషన్లకు బీజేపీ పార్టీ మీద బద్నాం చేస్తే ఊరుకునేది లేదు అని,కేంద్రంలో పార్లమెంట్ లో ఆమోదం పొందాలి అంటే బీజేపీ మద్దతు ఇవ్వాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పలేదని అలాగే కామారెడ్డి డిక్లరేషన్ లో జ్యోతి రావు పూలే పేరుమీద బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి 20వేల కోట్లు,5 సంవత్సరాలకు 1 లక్ష కోట్లు కేటాయిస్తాం అని చెప్పి మోసం చేసిందని,గత అసెంబ్లీ బడ్జెట్ లో ప్రవేశ పెట్టిన బీసీ లకు కేటాయించే నిధులు కేవలం పీజు బకాయిలకే సరిపోతాయని,అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నీ నిర్మిస్తాం అని చెప్పి మోసం చేసిందని,బీసీ ల పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందని, ఇచ్చిన హామీ లను అమలు చేయలేక అధికారంలో ఉండి చేతకాక బంద్ లో పాల్గొని బీసీ లను మోసం చేసే అతి పెద్ద కుట్ర దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బాగోతాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బీసీ అందరూ బుద్ధి చెప్పే రోజులు ఉన్నాయని,పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్, బోయినీ రాజు, పెద్ది శ్రవణ్,గడ్డం రవీందర్,మీసాల రవీందర్,గడ్డం గణేష్,గసికంటి వెంకటి, మ్యకల శ్రీకర్, కముటం గణేష్, గోపరవేణి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ బంద్ విజయవంతం



**గంభీరావుపేట అక్టోబర్ 18 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీసీ 42% రిజర్వేషన్ కల్పించాలని బీసీ నాయకత్వం రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా మండలంలోని వాణిజ్య వ్యాపార విద్య అన్ని సముదాయాలను ఉదయం నుంచి స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నరు. అన్ని పార్టీల అఖిలపక్ష నాయకులు రోడ్డుపైకి వచ్చి బిసి రిజర్వేషన్ 42 శాతంను అమలు చేయాలని నినాదాలు చేశారు. బందులో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ బిజెపి. మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మాల మహానాడు జాతీయ ఐక్యవేదిక జిల్లా నాయకులు బిఎల్ఎఫ్ అన్ని బీసీ సంఘాల నాయకులు వివిధ కుల సంఘాలు మద్దతు తెలిపి బందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ 72 ఏళ్లలో అగ్రవర్ణాల వారు పాలించారు తప్ప బిసి మాత్రం ఓట్లకే పరిమితమయ్యారని. బీసీలు 53 శాతం ఉన్నరు బీసీలకు 43% రిజర్వేషన్ కల్పించడంలో పార్టీలు క్రాపట ప్రేమ చూపుతున్నాయని. అగ్రవర్ణ కులాలకు ఈ డబ్ల్యూ సి కల్పించినట్లు ఈబీసీ 17% బీసీ 25 శాతం కలుపుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ద్వారా ఎన్నికలకు పోవచ్చు అని సుప్రీంకోర్టు సూచించినప్పటికీ పార్టీలన్నీ 42% శాతం రాజ్యాంగబద్ధంగా బీసీలకు ఇవ్వాలని అన్నారు. లేకుంటే 53% ఉన్న బీసీలు 53 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల నేతలు మల్లుగారి నర్సాగౌడ్. హమీద్. కూర సురేష్. వెంకటస్వామి. కోడె రమేష్. దోసల చంద్రం. ఆంజనేయులు. వెంకట యాదవ్. కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ



**మంథని, (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని పురవీధుల గుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, అంబీరు శ్రీనివాస్, సయ్యద్ ఇక్బాల్, దాసరి గట్టయ్య, బొంపల్లి రాజయ్య, మల్యాల మహేష్, సొప్పరి సంతోష్, బోనాల సత్యం, వెంగలి రాజయ్య, సాట్ల గట్టయ్య, మానుక స్వామి, గెల్లు లింగయ్య , రఫిక్ సోహెల్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**మంథని, (జనంసాక్షి) :** ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో... ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ స్వర్ణపల్లి, నాగెపల్లి,అడివి సోమన్పల్లి, భట్టుపల్లి, ఖాన్సాయిపేట్ గ్రామాల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, శ్రీను బాబు కి ఆయా గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ హాస్పిటల్ డాక్టర్లు, స్టాఫ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ బిసి జేఏసీ ఆధ్వర్యంలో మెమోరండం అందజేత



**సైదాపూర్ అక్టోబర్ 18( జూన్ సాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలో మండల బీసీ జేఏసీ పక్షాన .తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు. శనివారం రోజున తెలంగాణ బంద్ ను సైదాపూర్ మండల కేంద్రంలో. మరియు అన్ని గ్రామాలలో. సంపూర్ణంగా బందు పాటిస్తూ. తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ బీసీలకు 42 శాతం రాజకీయ విద్యా ఉద్యోగాల రిజర్వేషన్ కల్పించుటకు కేంద్రంలో 9వ షెడ్యూల్లో.ప్రకటించే విధంగా మెమోరాండం అందేశ -ారు ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు. మరియు కుల సంఘాల నాయకులు. యువకులు. పాల్గొన్నారు సైదా పూర్ మండల బీసీ సంఘం అధ్యక్షులు జంపాల భూపతి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్, గుందారం శ్రీనివాస్, ఊస కోయల రాఘవులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమవారపు రాజయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు పొడి శెట్టి వెంకట్రాజ సామాజికం కార్యకర్త విద్యావేత్త గాదెపాక కుమార్ రాజా, మాల మహానాడు సంఘ నాయకులు బోనగిరి అనిల్ కుమార్,, వేముల సాయికుమార్, వెనమల రమేష్ దంత సురేష్, మాడెపు రాహుల్, ముదిరాజ్ సంఘం నాయకులు. రాయిశెట్టి చంద్రయ్య. పెసరు కుమారస్వామి . పోలు ప్రవీణ్. రేగుల అశోక్ .నీళ్ల సతీష్. గూళ్ల అజయ్.వస్తాదుల సదానందం.నెల్లి రాములు. నెల్లిపోచయ్య .నీర్ల వెంకట్రాజ్యం. గాజురవేణి మల్లయ్య .రావిశెట్టి రఘుపతి. భాష వేణి సంపత్. దయాల శ్రీనివాస్. భాష వేణి రాకేష్. రావిశెట్టి పవన్. రాయిశెట్టి ఐలయ్య . భాష వేణి రాజయ్య. సురేష్ గౌడ సంఘం నాయకులు నాదెండ్ల రాజ్ కుమార్. సింగిల్విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు, గోపగాని నవీన్ ,మాచర్ల రమేష్, సామాజిక కార్యకర్త గున్నాల కృష్ణమూర్తి గౌడ్, బిజెపి నాయకులు జంపాల సంతోష్ .నెల్లి శ్రీనివాస్. సిపిఐ నాయకుల వాసుదేవ్, మరియు నాయకులు, రజక సంఘం నాయ కులు మునిగంటి సం తోష్ .గుడి కందుల రాజు. యాదవ సంఘం నాయకులు మేకల రాజు, మారవేణి శ్రీనివాస్. తొంట రజనీకాంత్ . పద్మశాలి సంఘం నాయకులు. కామిని వీరేశం ఊస కోయిల సంఘం నాయకులు.జంపాల సంతోష్. జంపాల భూపతి,,మైనార్టీ నాయకులు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీసీ బంద్కు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్



**ముస్తాబాద్ అక్టోబర్ 18 (జనం సాక్షి):**బీసీ బంద్ కు పూర్తి మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ బిసి లకు కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి ఎన్నికల్లో భాగంగా బిసి డిక్లరేషన్ హామీ ఇచ్చి మరిచిందన్నారు. ఒక వైపు ఎన్నికలు నిర్వహించలేక గడిచిన 2 స్వత్సరాలలో కెసిఆర్ మాదిరి రేవంత్ రెడ్డి తన సామాజిక వర్గానికే మాత్రమే ముఖ్యమైన శాఖలు కీలక పదవులు, వివిధ శాఖల ఉన్నతాధికార మరియు చైర్మన్ పదవులు ఇస్తూ బిసి లకు తీరని అన్యాయం చేస్తున్నారని తెలిపారు.మరో వైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 42% బిసి రిజర్వేషన్ పూర్తి స్థాయి లో బిసి లకు మాత్రమే చెందేలా అందులో అన్య మాతలను(ముస్లిం)లను బిసి లలో చేర్చే కుట్ర చేయొద్దు కేవలం బిసి లకు మాత్రమే 42% రిజర్వేషన్ పూర్తి స్థాయిలో కల్పించినట్లయితే తానే స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు తీసుకెళ్తానని చేసిన విషయం దానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు రావడం లేదని ఆరోపించాడు తెలంగాణ అసెంబ్లీ 42% బిసి రిజర్వేషన్ తీర్మానానికి భారతీయ జనతా పార్టీ 8 మంది శాసన సభ్యులు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారని పేర్కొన్నారు. భవిష్యత్ లో భారతీయ జనతా బిసి లకు పెద్ద పీట వేసే దిశగా ముందుకు వెళ్తుందని,ఇప్పటికే ప్రధాని పదవి తో పాటు కేంద్ర కేబినెట్ లో బిసి లకే మంత్రి పదవులు కట్టబెట్టి , బిసి ల పట్ల భారతీయ జనతా పార్టీ యొక్క అవశ్యకత తెలియజేశారన్నారు. చేతనైతే కాంగ్రెస్ పార్టీ ఈ రెండు సంవత్సరాల కాలంలో బిసి లకు ఏం చేసిందని ప్రశ్నించారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18,(జనం సాక్షి)** కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఎన్ ఎస్ యూ ఐ మండల ఉపాధ్యక్షులు నల్లపు శ్రీకాంత్ అన్నారు. టీపీసీసీ డెలికేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పిలుపు మేరకు బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలాలలోని వివిధ గ్రామాలలో పాఠశాలలను సందర్శించి చేయించిన స్కూల్స్ ను బంద్ చేయించారు. ఉపాధ్యక్షులు నల్లపు పోతరాజు శ్రీకాంత్ తో పాటు బెల్లెలా వరుణ్, సాదుల హర్షిత్, ఉరుముల వినయ్,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ పై ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 18 జనం సాక్షి...**బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ శనివారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వాలు కలిసి మరియు బిసి రిజర్వేషన్ 42% రాజకీయ ఉద్యోగ అవకాశాలకు వర్తింప చేయగలరని కోరుతూ నాగిరెడ్డిపేట్ మండల ముదిరాజ్ సంఘం తరపున వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ముద్రాజ్ సంఘం అధ్యక్షులు చుక్క బాలయ్య, నాయకులు గుర్రాల సిద్దయ్య, గంపల వెంకయ్య, హనుమాన్లు,యాదగిరి, సత్యం,భూమయ్య,పోచయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరి అంజయ్య కు నివాళులు అర్పించిన శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ టంగుటూ రి అం జయ్య వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరిం చుకుంటూ తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు శనివారం గాంధీభవన్ లో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఆవునుర్ గ్రామానికి వైకుంఠ రథాన్ని అందించిన చేపూరి శ్రీనివాస్ గౌడ్ రమేష్ గౌడ్



**ముస్తాబాద్ అక్టోబర్ 18 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన కీ,శే చేపూరి ఎల్లవ్వ రాజయ్య గౌడ్ జ్ఞాపకార్థంగా. కుమారులు చేపూరి శ్రీనివాస్ గౌడ్, చేపూరి రమేష్ గౌడ్ అవును గ్రామానికి వైకుంఠం రథం గ్రామానికి అందించారు. సుమారు రెండు లక్షల పైన వ్యయాన్ని వెచ్చించి అట్టి వైకుంఠ రథాన్ని ప్రజలకు అందించారు. వెంటనే ఆనర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారికంగా అప్పచెప్పడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామం తరపున వారికి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల అధ్యక్షులు సభ్యులు కార్యదర్శులు గ్రామ ప్రజలు యువకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వంట వార్పు



**ముస్తాబాద్ అక్టోబర్ 18( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామా లలో స్వచ్ఛందంగా వ్యాపారస్తులు పెట్రోల్ పంపులు, ప్రైవేట్ స్కూల్ ప్రభుత్వ స్కూల్ బంద్ కు సహకరించారు. ముస్తాబాద్ పట్టణంలో బీసీ జెసి ఆధ్వర్యంలో బంద్ లో భాగంగా వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. దీనికి మనలోని వివిధ పార్టీ నాయకులు బీసీ నాయకులు ఎస్సీ నాయకులు ప్రతి కుల సంఘాలు సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సురక్షిత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి



**వేములవాడ గ్రామీణం, అక్టోబర్ 18 (జనంసాక్షి):** దీపావళి పండగను ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రాం ఆఫీసర్ జనార్ధన్ తెలిపారు. పండగ సందర్భంగా టపాసులు కాల్చేటపుడు అగ్ని ప్రమాదాలను నివారించేలా తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఎక్కువగా పొగ వచ్చే సందర్భంలో మాస్కులను ధరించాలన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో పండగను జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాలిన గాయాలయిన వెంటనే గాయాలపైన సాధారణ చల్లటి నీటిని పది నిమిషాల పాటు పోయాలని, అనంతరం శుభ్రమైన క్లాత్ కప్పి ఉంచాలన్నారు. సిరా, నూనె వంటివి రాయకుండా వైద్యుల సలహా మేరకు ఆయింట్మెంట్ పూయాలన్నారు. అధిక ధ్వనిని ఇచ్చే టపాసులు కాల్చకపోవడం మేలని, పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు అందుబాటులో ఉండాలని సూచించారు. వదులైన దుస్తులు ధరించి టపాసులు కాల్చడం ద్వారా ప్రమాదాలు తగ్గే అవకాశాలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం సాదారణ రోజుల కంటే పండగ రోజు ప్రమాదాల సంఖ్య పెరిగిందని, వీటిని నివారించేందుకు తగిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని రాష్ట్ర 108 స్టేట్ హెడ్ ఆఫీసర్ సుధాకర్ పేర్కొన్నారు. అత్యవసర 108 సిబ్బంది సంఘటన స్థలానికి త్వరగా చేరుకొని ప్రమాద స్థాయిని తగ్గించేలా అందుబాటులో ఉంటారన్నారని ఏమైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే 108 కి సమాచారం అందించి అవసరమైన సహాయం పొందాలని సూచించారు.

## బీసీ రిజర్వేషన్ కై ధర్నా



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 18 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌర స్తాలో శనివారం బీసీ జేఏసీ పి లుపు మేరకు వివిధ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కులాలు వేరైనా, పార్టీలు వేరైనా బీసీ రిజర్వేషన్ కోసం అందరూ ఒక్కటి కావాలని, పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పలు నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలకు న్యాయం జరగడానికి వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మండల ప్రజలు ఉన్నారు.

## విద్యుత్ శాఖపై రైతులకు అవగాహన సదస్సు




**ముత్తారం అక్టోబర్ 18(జనంసాక్షి)**రాష్ట్ర విద్యుత్ శాఖ ఆదేశాలతో ప్రవేశ పెట్టిన పొలం బాట ప్రోగ్రాంను శనివారం రోజున ముత్తారం మండల విద్యుత్ శాఖ ఏ ఈ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హరిపురం రైతులకు అవగాహన సధస్సు కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విద్యుత్ కోసం కేపాసిటర్లతో పాటు ఐ ఎస్ ఐ కి సంబందించిన ప్రకారం మోటార్లను ఉపయోగించుకోవాలని రైతులకు జరుగుతున్న ప్రమాదాల గురించి అవగాహన కల్పించామన్నారు. అంతేకాకుండా వర్షాకాలం సీజన్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర గాని విద్యుత్ స్టాటర్ల దగ్గర జాగ్రత్తలు వహించాలని అన్నారు.గ్రామంలో గాని రైతుల పంట పొలాలవద్ద ఏదైనా సమస్య వస్తే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.గ్రామానికి బిల్లులు వసూలు కోసం వచ్చిన అధికారులకు సహకరించి సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు,తాడూరి కిషన్, బోద ప్రకాష్ రెడ్డి,ఎగుర్ల కుమార్,రాజబాపు, రవి, రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీని బద్నాం చేస్తే ఊరుకునేది లేదు: సుభాష్



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 18 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీని బద్నాం చేస్తే ఊరుకునేది లేదని బీజేపీ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షుడు మల్లయాల సుభాష్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి బీసీ 42 శాతం రిజర్వేషన్ కోసం ఎలాంటి సర్వేలు చేయకుండా ఆగమేఘాల మీద అసెంబ్లీలో తీర్మానం చేసి పంపడంతో బీసీలకు రిజర్వేషన్ దక్కడం లేదని తెలిపారు. డిప్యూటీ సీఎం బీజేపీపై వ్యతిరేక నినాదాలు కార్యక్రమాలు చేయమనడం సరికాదని, తీరు మార్చుకోవాలని సూచించారు. మాజీ అధికారులతో కమిటీ వేయించి తెలంగాణలో బీసీలు ఎంతమంది ఉన్నారో సర్వే చేయించాలని, దానికి అనుగుణంగా రిజర్వేషన్ ఆమోదించాలన్నారు. అధిక సంఖ్యలో ఉన్న బీసీ లకు సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాము, ప్రేమ్, తాణాజీ, తదితరులు ఉన్నారు.

## మెడికల్ సిట్ సాధించిన విద్యార్థికి సన్మానం

ముత్తారం అక్టోబర్ 18(జనంసాక్షి) ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టు రమేష్ కుమారుడు అన్విట్ గౌడ్ అనే విద్యార్థిని ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడికల్ సీటు సాధించగా శనివారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ నాయకుల తో కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్విత్ మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఎదగాలని కోరారు.అనంతరం విద్యార్థిని అభినందించి మిఠాయిలను తినిపించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు అత్తే చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు నాంసాని సమ్మయ్య, నిమ్మతి రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు



## ముళ్ళ పొదల్లో పడేసిన మొక్కలు మాయం

### రానాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఏపీడి విచారణ



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చంటి సతీష్ పై వచ్చిన ఫిర్యాదు పై శనివారం డిఆర్డిఏ ఏపీడి కోమెర సత్యనారాయణ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ సుమారు 1000 మొక్కలను నాటకుండా ముళ్ళ పొదల్లో పారేశాడని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఇటీవల ఫిర్యాదు చేయగా కలెక్టర్, డిఆర్డిఓ ఆదేశాల మేరకు ఏపీడి శనివారం విచారణ చేపట్టారు. మొక్కలు పడేసిన చోటకు వెళ్ళి క్షేత్రస్థాయిలో విచారణ జరపగా అక్కడ మొక్కలు మాయమయ్యాయి. ఆ మొక్కలు ఎక్కడైనా నాటారా..? లేక నర్సరీకి తరలించార..? అని ఏపీడి ఫీల్డ్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు. ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడిందని, అతనిపై చర్యల నిమిత్తం ఉన్నత అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఏపీడి సత్యనారాయణ ఈ సందర్భంగా జనంసాక్షి తో తెలిపారు. ఈ విచారణలో రానాపూర్ తాజా మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీనివాస్, పాలకుర్తి మండల ఎంపీడీవో, ఏపీవో, రాణాపూర్ పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్, ఈసి, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల కోసం జేఏసీ బంద్

### బోధన్ లో విజయవంతం



బోధన్, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) : పార్లమెంట్ లో బీసీలకు 42:శాతం రిజర్వేషన్లు హక్కుల సాధనకోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు నిర్వహించిన బంద్ బోధన్ లో విజయవంతం అయింది. శనివారం ఉదయం 6 గంటల నుండి బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపారు. బందులో జెండాలు ఎజెండాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అధికార పార్టీ నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీలు బిజెపి, బీజేపీ, వామపక్ష పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తా, బస్ డిపో ముందు నినాదాలు చేసి నిరసన తెలిపారు. అక్కడి నుండి న్యూ బస్ స్టాప్ నుండి ఆచన్ పల్లి పోస్టు ఆఫీస్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ బంద్ లో అన్ని ప్రయివేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాలయాలు, అన్ని వాణిజ్య సంస్థలు, వ్యాపారస్తులు, పెట్రోల్ బంకు లు, స్వచ్ఛంగా బంద్ చేసి బంద్ ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ చైర్మన్ గాండ్ల రవీందర్ యాదవ్, వైస్ ఛైర్మన్ సుధాకర్ చారి, జాక్ నేతలు అశోక్ రెడ్డి, బీర్కూర్ శంకర్(బుజ్జి), సంజీవ్ కుమార్, గంగాధర్ గౌడ్, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, పాషా, శరత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అంకు దాము, హరికాంత్ చారి, బిజెపి నాయకులు పసులోటి గోపి కిషన్, సిర్ప సుదర్శన్, సిఐటియు మల్లేష్, భవానిపెట్ శ్రీనివాస్, శంకర్ గౌడ్, పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక



ముత్తారం అక్టోబర్18(జనంసాక్షి )ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాట్ల మొగిలి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం సాయంత్రం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో భీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మొగిలి కి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఎడపల్లిలో బంద్ విజయవంతం

**ఎడపల్లి, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :** 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధనలో భాగంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం ఎడపల్లి మండలంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. ఈ మేరకు పార్టీలకు అతీతంగా నాయకులు ఉదయం నుండే గ్రామాలలో తిరుగుతూ దుకాణ సముదాయాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని పార్టీల నాయకులు ఏకమై మద్దతు తెలపడం అభినందనీయమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేవరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డల్ల సురేష్ మాదిగ, అభి, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయుడు, బండారి హబీబ్, బంజ కామప్ప, శ్రీనివాస్, పురం శేఖర్, స్వామి గౌడ్, మనోజ్, ప్రతాప్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, నవీన్, బొబ్బిలి శ్రీనివాస్, ఎంఐఎం ఎడపల్లి మండల అధ్యక్షులు రహీం అలీ, మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, బాబా, లాయక్, బాబర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, మల్లెపూల శ్రీనివాస్, కటకం చేతన్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం



**ఆర్మూర్,అక్టోబర్ 18 (జనంసాక్షి):**బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం ఆర్మూర్ లో విజయవం తమైంది .కాంగ్రెస్,బీ ఆర్ఎస్,బిజెపి,సిపిఐలతో పాటు ప్రజా సంఘాలు, బీసీల కుల సంఘాలు బంద్ కి సంపూర్ణ మద్దతు ఇచ్చాయి.ఈ సందర్భంగా వ్యాపార వాణిజ్య సంస్థలు,ప్రైవేట్ పాఠశాలలు, హెూటల్స్ స్వచ్ఛందంగా మూసి ఉంచారు.ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.బంద్ విజయ వంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు ఆయా పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిజియోథెరపీ సేవలాంటిదే

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** వైద్య చికిత్స విధానంలో ఫిజియోథెరపీ అనేది ఒక గొప్ప సేవలాంటిదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి (బేగంపేట ఎక్స్‌రోడ్) లో బాణాల అరుణ్ ఏర్పాటు చేసిన అంజనీ ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆయన శనివారం సందర్శి ంచారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందించే సేవలను అడిగి తెలుసుకుని నిర్వాహకుడిని అభినందించారు. వివిధ రోగాలను నయం చేయడానికి వైద్యుడి సేవలు ఎలా పొందుతామో అదే రీతిలో పక్షపాతం, ప్రమాదాల్లో అంగవైకల్యం పొందిన వారికి ఫిజియోథెరపీ సేవలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి నిత్యం తమ వంతుగా వైద్యచికిత్స సేవలు అందించి వారిని సాదారణ వ్యక్తిలా మార్చడంతో ఫిజియోథెరపిస్ట్ ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు.



## బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా వెంటనే అమలు చేయాలని వినతి

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :**
42శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా వెంటనే అమలు చేయాలని బిసి, ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియాలో గనులు, వివిధ డిపార్ట్మెంట్‌లపై శనివారం సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలైనా బీసీ వర్గాలకు దక్కాల్సిన రాజ్యాధికారం గాని ఆర్థిక స్వావలంబనగాని జరగలేదని, బీసీల జనాభా తెలంగాణ రాష్ట్రంలో 56శాతం ఉన్న 15శాతం కూడా శాసన నిర్మాణంలో ఇప్పటివరకు పాల్గొన్న పరిస్థితి లేదన్నారు. కనీసం స్థానిక ఎన్నికల్లో అయినా 42 శాతం అవకాశం కల్పించాలని బీసీ వర్గాల కోరికను మరొక్కసారి అణచివేసే ప్రక్రియ అగ్రవర్ణాల నుండి జరుగుతుందన్నారు. బీసీల ఐక్యతను చాటే ఎందుకే తెలంగాణ వ్యాప్త బందును బీసీ జేఏసీ చేపట్టిందని బందుకు మద్దతుగా సింగరేణి వ్యాప్తంగా బీసీల డిమాండ్‌ను సింగరేణి యాజమాన్యం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడంలో భాగంగా గనులు డిపార్ట్మెంట్లపై బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియాలో మెమోరాండాలు ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఓబీసీ నాయకులు ఆయిలీ శ్రీనివాస్, గంధం సాంబశివరావు, ఐ. సత్యం, మామిడి తిరుపతి, సంపత్, సామల లక్ష్మీనారాయణ, బొడ్డు రమేష్, దాసరి శ్రీనివాస్, కచ్చు శ్రీనివాస్, రవీందర్, వెంకటేష్, జనగామ సతీష్, రవీందర్ రాజారాం, శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

## బిసి బంద్‌కు కాంగ్రెస్ శ్రేణులు పూర్తి మద్దతు

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :**
పట్టణములో బిసి బంద్‌కు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కాంగ్రెస్ శ్రేణులు పూర్తి మద్దతు తెలిపారు. శనివారం ఎనిమిదవ కాలనీ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బందు కార్యక్రమానికి సంపూర్ణంగా సహకరించిన వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు వారికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధితో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో సమాజ సంక్షేమం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కులగనన నిర్వహించి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఆమోదించి గవర్నర్‌కు ఆమోదం తెలిపితే రాష్ట్రపతికి పంపకుండా కేంద్ర ప్రభుత్వం బిజెపి అడ్డుకొని బీసీల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ బీసీ రిజర్వేషన్ అడ్డుకుంది బిజెపి పార్టీనినేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, చాట్ల సదానందం, రేషవేణి కేశవులు, బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు రాజేష్, అధ్యక్షులు మార్కరాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, ఆకుల రాజిరెడ్డి, సారయ్య నాయక్, దశరథం గౌడ్, అనుము రాములు, ఇరికి మహేష్, మోతుకు అవినాష్, పూజారి రాకేష్, ఓదెల కుమార్, మహిళా నాయకురాలు ఇరికి రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఓబీ ఉత్పత్తి సాధించిన ఆపరేటర్లకు ప్రశంసా పత్రాలు అందజేసిన పీఓ



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి)**
2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 గనిలో ఈ నెల మొదటి పక్షంలో 1 నుండి 16వ తేది వరకు 9.25 లక్షల క్యూబిక్ మీటర్ల ఉత్పత్తి లక్ష్యానికిగాను 8.88 లక్షల క్యూ.బిక్ మీటర్ల ఓబి (96శాతం) ఉత్పత్తి సాధించిన సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆపరేటర్లకు ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలోనే అతి పెద్ద ప్రాజెక్టు ఓసీపీ-3యని, సింగరేణి వ్యాప్తంగా ఓసీపీ-3పై ఉత్పత్తి ఉత్పాదకతపై మంచి అభిప్రాయం ఉందని, దాన్ని కాపాడుతున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా మన గనికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో మీరు అందరూ కలిసి కట్టుగా కృషి చేసి గనిని సింగరేణిలోనే ముందు వరసలో నిలపాలని కోరారు. ఉత్పత్తిలో ఈ ఘనత సాదించేందుకు దోహదపడిన మేనేజర్, ఉద్యోగులను, సూపర్‌వైజర్లను, అధికారులను, దీనికి సహకరించిన యూనియన్లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరం గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, తద్వారా మన ఆర్‌జి-2 ఏరియా, కంపెనీకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన షావల్ ఆపరేటర్లు జడల కమలాకర్, కామ వెంకటేశ్వర్లు, చిక్కుడు శ్రీనివాస్, డంపర్ ఆపరేటర్లు ముకరం ఖాన్, దగ్గు చంద్రయ్య కు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భరత్ కుమార్, అధికారులు కొండి శంకరయ్య, భాస్కర్ రెడ్డి, దుర్గం శంకర్, పాల నరేష్, శంకర్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, అజీజ్ తదీతరులు పాల్గొన్నారు.

## మండలంలో బిసి బంద్ ప్రశాంతం

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న పలు పార్టీల నేతలు.
- ర్యాలీ రాస్తారోకో ధర్నా లతో దద్దరిల్లిన నినాదాలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :**
బీసీలకు రాజ్యాధికారం కావాలని, ఇచ్చిన పిలుపులో భాగంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ మండలంలో విజయవంతమైంది. 56% ఉన్న బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 42% కల్పించాలని ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో భాగంగా శనివారం మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బహుజన సమాజ్ పార్టీ లతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు బందు లో పాల్గొన్నారు. ఉదయం నుండి పట్టణంలో కలియ తిరిగిన అఖిలపక్షం నేతలు వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు సినిమా హాల్ పాఠశాలలను మూయించి వేశారు. పట్టణంలో ర్యాలీగా తిరిగిన అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ, అత్యధికంగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలని పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న ఉద్యమానికి బీసీ లందరూ మద్దతుగా నిలవాలని బీసీల ఐక్యతను సాధించేంతవరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని రానున్న రోజుల్లో బీసీలు రాజ్యాధికారం చేపట్టే దిశగా అడుగులు వేయాలన్నారు. 42 శాతం కచ్చితంగా అమలు చేసి తీరే విధంగా ఉద్యమించాలని కొనియాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ .సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు సాయిరి మహేందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ పాల రామారావు, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, బిజెపి నేతలు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కూకట్ల నాగరాజు, సౌదరి మహేందర్ యాదవ్, కందుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మండల రమేష్, గజ బీం కార్ పవన్, గుడ్ల వెంకటేష్, ఆరేపల్లి సరేష్, పురం రమణ, తోపాటు పెద్ద సంఖ్యలో బిజెపి కాంగ్రెస్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :**
భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ సుర శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీలో చురుకైన నాయకులుగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా చెన్నూరు అసెంబ్లీ శాసనసభ్యులుగా ప్రభుత్వ విప్పు గా పనిచేసి నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పార్టీ పలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన యువ నాయకులు అని కొనియాడారు. ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పనిచేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు కు అత్యంత ప్రియ శిష్యుడిగా ఉన్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో పార్టీ ప్రతిష్టకు పాటుపడుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓదెల జెడ్పిటిసి గంట రాములు, పారుపల్లి గుణపతి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బోయిని రాజ మల్లయ్య, కూకట్ల గోపి, శీలం శంకర్, సర్వర్, మహేష్, బోయిని ముత్యాలు, వేయికండ్ల నరేందర్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# నేత్రదాత కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ అభినందన పత్రం అందజేత



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** రామగుండం నగర కార్పోరేషన్ పరిధిలోని 19వ డివిజన్ న్యూమారేడుపాక (నర్సింహపురం) కు చెందిన కందుల లక్ష్మీ అనారోగ్యంతో మరణించింది. మరణించిన ఆనంతరం ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఆమె తల్లి నేత్రాలను దానం చేశారు. దీంతో మృతురాలి ఇంటి వద్ద నేత్రదానంపై అవగాహన కల్పించి అభినందన పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చౌదరపు లింగమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అపోహాలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని కుమారులు, ఇద్దరు కూతుర్లు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదాశయ బాధ్యులు జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, డా॥ కందుల లింగయ్య, అభినందించారు.



## ఫ్లేడేలు, పీహెచ్‌డీలు బహిష్కరిస్తామని పీఓకు వినతి

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు అధికారులు ఫేర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమేంట్ (పీఆర్‌పీ) చెల్లించే వరకు ప్లేడేలు, పీహెచ్‌డీలు బందు చేస్తామని ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్సరాల నుండి పీఆర్‌పీ ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఇది వరకే ఎన్నోమార్లు అధికారులకు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు పీఆర్‌పీ చెల్లించడంలో యాజమాన్యం సరియైన దృష్టి సారించకపోవడం వల్ల తాము అనేక విధాలుగా నష్టపోతున్నామన్నారు. పీఆర్‌పీ వెంటనే చెల్లించాలని వారు యాజమాన్యాన్ని కోరారు. లేనియెడల తాము పీహెచ్‌డీ, ప్లేడేలను బందు చేస్తానమని తెలిపారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో కంది శంకరయ్య, ఎస్. భాస్కర్ రెడ్డి, డి. శంకర్, టీ. శంకర్, ఎ. కృష్ణమూర్తి, పీఎస్‌జె. జయంత్‌బాబు, జి. శ్రావణ్, ఆర్. రమేష్, భరత్ కుమార్, కె. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణములో వ్యాపార, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** పట్టణములో రాష్ట్ర వ్యాప్త బీసీ బందు పిలుపులో భాగంగా శనివారం కాలనిలో బందు కొనసాగింది. .ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూనే మళ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులే కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండి పడ్డారు. చట్ట బద్దత లేకుండానే రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదల చేయటం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాయకులు ఆకుల శశికుమార్, మేడి సదానందం, మూకిరి రాజు, బుర్ర ముత్యాలు, ముక్కెర మొగిలి, గుడెల్లి రాం చందర్, కటకం సతీశ్, ఆకుల కుమార్ గౌడ్, కుమార్ నాయక్, అనిల్ కుమార్, దాసరి బాలరాజు, మంద సాయి ప్రణీత్, అఖిల్ గౌడ్, అంకం కుమార్, ఒరుగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలి

### బందు సందర్భంగా న్యూ డెమోక్రసీ ర్యాలీ




**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర బందులో భాగంగా 8వ కాలనీ పట్టణంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. అశోక్. మాట్లాడుతూ బీసీలకు 42శాతం శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9ని హైకోర్టు కొట్టి వేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ నాయకులు రామగిరి మదనమ్మ, కాస్పేట రాజేశ్వరి, ఈ లింగయ్య ,జె సామి, ఎస్ నాగరాజు, అక్క పాక లింగయ్య, జి కొమరమ్మ, నరేష్, లక్ష్మణ్, సదయ్య, లక్ష్మి ,రజిత, రజిత, పెదులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘంతో యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** ఆర్జీ-2 ఏరియా గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశం నిర్వహించింది. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరేన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుర్తింపు సంఘం నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కార్మికుల కష్టార్జింతో నిర్మించిన కమ్యూనిట్ హాల్స్ అద్దె పెంపును విరమించి పాతపద్దతిలోనే కొనసాగించాలని కోరారు. ఓసీపీ-3 ప్రాజెక్టులో కార్మికులకు మౌళిక వసతులు కల్పించాలని, కార్మిక వాడల్లో అంతర్గత రోడ్లను, డ్రైనేజీలను, క్వార్టర్ల రిపేరులు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీటన్నింటిపై జీఎం సానుకూలంగా స్పందిస్తూ తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించటం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా రక్షణాధికారి ఎస్. సంతోష్ కుమార్, ఏజెంట్ నేహ్రు, అధికారులు అరవింద్‌రావు, మురళీకృష్ణ, ఉదయ్ హరిజన్, సుజన్ మోహ్రా, ధనుంజయ్, వెంకటరాంచంద్ర, వెంకటరాంరెడ్డి, గుర్తింపు సంఘనాయకులు జీగురు రవీందర్, బీ. శ్యాంసన్, గంధం సాంబశివరావు, కే. రాజరత్నం, రవికుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టుగా శ్రీనివాస్



**ఆర్మూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** హైదరాబాద్ లో తెలంగాణ కేసరి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆర్మూర్ కు చెందిన జర్నలిస్ట్ సత్ పుతె శ్రీనివాస్ రెండవసారి రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టుగా ఎన్నికై పత్రిక యాజమాన్యంచే మెమొంటో శాలువాతో సత్కరింపబడ్డారు.

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బర్త్డే సంబరాలు



**కథలాపూర్,అక్టోబర్ 18 (జనంసాక్షి):** కథలాపూర్ మండల కేంద్రంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు చేయడం తో మరియు కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కథలాపూర్ మండల పలు గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలో

# బంద్ విజయవంతం

### బంద్‌కు మద్దతు తెలిపిన కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్..



**ముత్తారం అక్టోబర్ 18(జనంసాక్షి )** బిసి జెఏసి ఇచ్చిన తెలంగాణ బంద్ ముత్తారం మండలంలో విజయవంతం అయ్యింది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బంద్‌కు మద్ధతు ఇచ్చాయి. శనివారం మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో విద్యా సంస్థలు, వ్యాపార కేంద్రాలను ఆయా పార్టీల నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్‌లు తోడు దొంగలని, బిసిలపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ బిసి రిజర్వేషన్లను అమలు పరిచేందుకు చూస్తుంటే అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మద్దెల రాజయ్య, అల్లం కుమారస్వామి, వాజిద్ పాషా, గాదం శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, రవీందర్ రావు, బిజెపి నాయకులు మారం శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ తదితరులున్నారు.

## శంకరపట్నంలో బీసీ బందు సంపూర్ణం

**శంకరపట్నం అక్టోబర్18 (జనంసాక్షి):** శంకరపట్నం మండల కేంద్రంలో వరంగల్ కరీంనగర్ రహదారి పైన బీసీ సంఘాల ఐక్యవేదిక చేపట్టిన బంద్ నేపథ్యంలో అన్ని రాజకియ పార్టీల నాయకులు 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సంస్థ లు, హెూటల్స్, పెట్రోల్ బంకులు మూసివేసి మద్దతు తేలపడంతో బందు సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ బందులో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.





## చొప్పదండిలో బంద్ విజయవంతం

### బందుకు మద్దతు తెలిపి బందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చొప్పదండి ,అక్టోబర్ 18( జనం సాక్షి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శనివారం చేపట్టిన తెలంగాణ బంద్ చొప్పదండిలో విజయవంతం అయింది .బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ఎస్ పార్టీ ,బిజెపి పార్టీ నాయకులు మద్దతు తెలిపి ,వేరువేరుగా పట్టణంలోని వ్యాపార, వాణిజ్య దుకాణాలను మూసివేయించగా కొందరు స్వచ్ఛందంగా బందు పాటించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ,బిజెపి పార్టీ నాయకులు వేరువేరుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## బోర్డు ఉల్టా పల్టా, ప్రజలకు తెలిసేది ఎలా!






**రాయికల్ అక్టోబర్ 18 (జనం సాక్షి ):**
రాయికల్ పట్టణంలో రోడ్డు రవాణా శాఖ అధికారులు ఏర్పాటు చేసిన వీరాపూర్ గ్రామాన్ని సూచించే బోర్డు వెనక సైడ్ రోడ్డుకు ముందు సైడ్ ఇండ్ల వైపు కనిపించడంతో రోడ్డుపై వెళ్లే ప్రజలకు వాహన వాహనదారులకు ఆ బోర్డ్ ఏంటో ఎవరికి తెలియని పరిస్థితి దాపురించింది. ప్రజలకు సమాచారం కోసం ఏర్పాటుచేసిన సూచిక బోర్ట్ వెనక్కు పెట్టడం పట్ల రోడ్డు రవాణా శాఖ తదితర శాఖల అధికారులు నిర్లక్ష్యం అర్థమవుతుంది.తక్షణమే సరిగ్గా సూచిగా ఏర్పాటు చెయ్యాలని ప్రజాలు డిమాండ్ చేస్తున్నారు.

## జెసి జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ లో తన వంతు కృషి చేస్తున్న కొత్తొల్లగంగారాం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)**
బీసీ జేఏసీ తలపెట్టిన బందులో పాల్గొని బందు చేయడంలో తన వంతు కృషి చేస్తున్నటువంటి అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తల్ల గంగారం ఆర్టీసీ డిపో ముందట బైటాయించి ఈ యొక్క బందును సక్సెస్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బహుజన ఐక్యవేదిక జిల్లాలో యువజన నాయకులు నాగరాజు భారతీయ విద్యార్థి మార్చా రాష్ట్ర కార్యదర్శి జిపిఎం విటల్ గణేష్ నాయక్ సిద్ధ రాములు ఇంకా తదితరులు చాలామంది బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కేంద్ర బిజెపి ప్రభుత్వమే

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ బీసీ బందులో పాల్గొన్న సిపిఎం నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం జరిగిన రాష్ట్రవ్యాప్త బందులో సిపిఎం నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కేంద్ర బిజెపి ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వం జీవోను తీసుకొచ్చి గవర్నర్కు పంపిన గాని పక్కన పెట్టడం బిజెపి పని అని అన్నారు. అదేవిధంగా పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత బిజెపి ప్రభుత్వం మీద ఉన్నాకాని అక్కడ చేర్చకుండా నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణలో మాత్రం బీసీలకు సపోర్ట్ చేస్తూ బందులో పాల్గొనడం శోచనీయమని అన్నారు. బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరి అవలంబిస్తూ మోసం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ ప్రకారం ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నా కానీ కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి మళ్లీ ఓసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మాట్లాడుతున్నాడని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎవరికి వర్తిస్తాయో కూడా ఎమ్మెల్యే గారికి తెలవకపోవడం అలాంటి వ్యక్తిని కామారెడ్డి ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బీసీలను అవమాన పరుస్తూ రిజర్వేషన్లు ఇచ్చేది లేదు ఒక్క తెలంగాణలో ఇస్తే దేశమంతా అడుగుతారని మాట్లాడడం సిగ్గుచేటని విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ముదా%శీ% అరుణ్, నాయకులు నాయకులు మోహన్, సత్యం, మంద శీను, దశరథ్,రాహుల్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్ అక్టోబర్ 18 (జనం సాక్షి):**
సిరిసిల్ల తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆవునూరి వెంకట్రాములు కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాలునికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**చొప్పదండి ,అక్టోబర్ 18 (జనంసాక్షి):**
మండలంలోని రాగంపేట గ్రామంలో తల్లితండ్రులను కోల్పోయి అనాథగా మారిన బాలుడు స్వాద్విన్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించి ఇరవై వేల(20,000/-) రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం వెంటనే అందేలా చూడాలని ఆదేశించడంతో పాటు భవిష్యత్తులో అన్ని విధాలా బాలుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన కుక్కల స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మా వాటా మాకు దక్కాల్సిందే..!

◆ అన్ని పార్టీల బీసీ నాయకులంముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాం
◆ స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయండి
◆ బిసి బంధు కార్యక్రమం అనంతరం అఖిలపక్ష పార్టీల బీసీ నేతల డిమాండ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :** జనాభాపరంగా సమాజంలో 56% ఉన్నటువంటి బీసీలమైన మాకు మా వాటా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని శనివారం బీసీ నేతలు స్థానిక అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చట్ట శాసనసభల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష బీసీ అన్ని పార్టీల నాయకులు బందు పిలుపు ఇవ్వడంతో సుల్తానాబాద్ పట్టణంలో అన్ని వర్గాలు బంద్ చేసి మద్దతు తెలిపిన అనంతరం బీసీ నేతలు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సాయిరి మహేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, గాజుల రాజమల్లు,బిజెపి పార్టీ సీనియర్ నేత సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పారుపల్లి గుణపతి, ఉస్థేం గణేష్, కర్రె కుమార్, పసిడ్ల సంపత్, వేగోళం శంకర్ గౌడ్, తౌర్రి కొండ ప్రభాకర్,మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బోయిని రాజ మల్లయ్య, దీకొండ భూమేష్, సూర శ్యామ్, సౌదరి మహేందర్ యాదవ్, పకీర్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ సమాజంలో 56% ఉన్నటువంటి బీసీ కులాలమైన మేము అన్ని పార్టీల నాయకులను కలిసి ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నామని మా యొక్క డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని గవర్నర్కు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం మాకు రావాల్సిన వాటా మాకు దక్కాల్సిందేనని కోరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే గత కొన్ని సంవత్సరాలుగా బీసీలు విద్య రాజకీయ ఉపాధి ఉద్యోగ రంగాలలో పూర్తిగా వెనుకబడి ఉన్నామని గుర్తు చేశారు. ముఖ్యంగా బీసీలను అగ్రవర్ణాలు ఎదగకుండా తమ వాటా మాకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాజకీయరంగంలో బీసీలందరూ చైతన్యమై మా యొక్క బలమైన డిమాండ్ ను ఇప్పటికైనా నెరవేర్చాలని లేనియెడల ఇప్పుడే ఆరంభమైన ఆందోళన కార్యక్రమాలను ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 10 శాతం లేని రెడ్డి రావు బ్రాహ్మణులు రాజ్యాధికారాన్ని చేపట్టి అధికారం తమ చెప్పు చేతల్లో పెట్టుకుని బీసీలను కేవలం ఓటు బ్యాంకుకే పరిమితం చేసి బిసి ఓట్లను దండుకుంటు న్నారని ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వమని తెలిపారు. అన్ని పార్టీలలో ఉన్నటువంటి బీసీ నాయకులమైన మేము బీసీలకు చట్ట శాసనసభలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత మైన ముఖ్యమంత్రి ప్రధానమంత్రి గవర్నర్ నామినేటెడ్ పోస్టులలో బీసీలను అణ గ దొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఉద్యోగ రంగాలలో కూడా బీసీలకు అన్యాయం జరుగుతుందని ఉపాధి అవకాశాలు లేకుండా బీసీలు ఎంతోమంది పేదరికంతో కృంగి పోతున్నారని పేర్కొన్నారు. మా వాటా మాకు దక్కేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేసి బీసీల సత్తా చాటుతామని వారు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హెచ్చరించారు. ఇకనుండి ఏ పార్టీ లేకుండా పార్టీలకతీతంగా బీసీలమందరం ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాజ్యాధికారమే లక్ష్యంగా మరో తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పాలకులు ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్న 42 శాతం రిజర్వేషన్లకు వెంటనే ఆమోదం తెలిపి రాష్ట్రపతి ఆమోదం కొరకు పంపించాలని కోరారు. మాజీ ఎంపీపీ పాల రామారావు తోపాటు పలువురు సంఘీభావం తెలిపారు.

## నియోజకవర్గంలో బంద్ విజయవంతం..

**గోదావరిఖని, జనంసాక్షి :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్కు పిలుపునిచ్చారు.రామగుండం నియోజకవర్గంలో బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలోగోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నుండి బంద్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో వర్తక వ్యాపారులను, పౌరులను స్వయంగా కలిసి బంద్కు సహకరించాలని కోరారు.డిమాండ్ న్యాయసమ్మతమైనదని అవగాహన కల్పిస్తూ..అందరూ స్వచ్ఛందంగా దుకాణాలు,వ్యాపార సముదా యాలను మూసివేసి బంద్ విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కుల భాస్కర్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల నరహరి, మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమన్న, బోడకుంట సుభాష్,మాజీ కార్పొరేట్ పిడుగు కృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్,బండారి శ్యామ్,మాడ ప్రభాకర్ రెడ్డి, జక్కన బాలు,పులి విష్ణు వర్ధన్ రెడ్డి,అందే రాజ్ కుమార్,మెరుగు శ్రీనివాస్,గొల్లూరు పురుషోత్తం, మిడివెల్లి అంజి, బూడిదహర్ష,జక్కుల పద్మ,బుంగ మహేష్,బియ్యాల మహేందర్,శిలారపు కళ్యాణ్,గుంపుల వంశీ తధితరులు పాల్గొన్నారు.



## ఐపీఎస్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు.వేడుకలలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతమని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పటాకులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల నూతన వ్యవసాయ అధికారిగా పైడితల్లి



**సుల్తానాబాద్,అక్టోబర్ 18 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల నూతన వ్యవసాయ అధికారిగా పైడితల్లి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాట్నపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏడీఏ శ్రీనాథ్ ఆధ్వర్యంలోమండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ డీలర్లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో పైడితల్లి మాట్లాడుతూ రైతులకు ఏ సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కోరారు. రైతు బంధు, రైతు భీమ వంటి వాటికి ఇంక ఎవరైన దరఖాస్తులు చేసుకొని వారు ఉంటే వ్యవసాయ కార్యాలయంలోకి వచ్చి చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, తిరుపతి రావు, రవీందర్ రావు, సిరిపురం రమేష్తో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు లాభాలవాట చెల్లించాలి..

### - సింగరేణి అధికార ప్రతినిధి రవీందర్రెడ్డికి వినతీపత్రం..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం-1 డివిజన్ పరిధిలోని రైల్వే మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాలలో వాటా ఇప్పటి వరకు అందలేదు. కార్మికులకు లాభాల వాటా రూ.5,500 వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆర్జీ-1 డిజిఎం (పర్సనల్ మేనేజర్), అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్రెడ్డికి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని శనివారం ఇచ్చారు.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాల వాటా సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు రూ.5500 ఇచ్చారని.ఆర్జీ-1 డివిజన్ పరిధిలోని రైల్వేసైడింగ్లో మెయింటెనెన్స్ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం ఈనాటికీ లాభాల వాటా రూ.5500 ఇవ్వని దుస్థితి ఏర్పడిందని, ఆర్జీ-1 డివిజన్ పరిధిలోని రైల్వేసైడింగ్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్తో వెంటనే రూ.5500 ఇప్పించాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ , సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐ.రాజేశం, ఆర్జీ-1 డివిజన్ నాయకులు నేరెళ్ల రాజేందర్, ఎస్.కృష్ణ, జే.కిష్టయ్య,గడ్డి రాజు, భూదారపు సురేష్, వెంక టేష్, మహేష్, భరత్,తదితరులు పాల్గొన్నారు.



## బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 18 (జనంసాక్షి) :** బీసీ బందుకు సహకరించిన అన్ని వర్గాల వ్యాపారులకు, బిసి కుల బాంధవులకు, నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బందు కార్యక్రమంలో పాల్గొని బీసీల సత్తా చాటి,విజయవంతం చేసిన బిజెపి కాంగ్రెస్ బి ఆర్ఎస్ బీఎస్పీ పెద్దలకు,ఇతర పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉద్యమాభివందనాలు తెలిపారు.

# బీసీల పట్ల బీజేపీ..బీఆర్ఎస్‌వి కపటప్రేమ..

## ◆ రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించిన తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగంలో అవకాశాలు పెరగాలని, బీసీ కుల గణన నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 42శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందనరాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేదెందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆముదానికి గవర్నర్‌ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా గతంలో స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 23శాతానికి బిఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపటప్రేమను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బీసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# పార్టీ కండువలు వేరైనా మా స్నేహం ఒక్కటే..!

## బీసీ బందు పిలుపులో గత స్మృతులను నెమరు వేసుకున్న నేతలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :**
పార్టీ కండువాలు వేరయినంత మాత్రాన మేమంతా ఒకటేనని మా ఆలోచన విధానం, మా స్నేహం విడిపోదని గొప్ప నిర్వచనాన్ని చాటిచెప్పారు నేతలు. శనివారం బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బీసీ సంఘాలు బందు పిలుపు ఇవ్వడంతో, బంధు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, మాజీ ఎంపీపీ పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అమీర్ శెట్టి రాజలింగం కలుసుకొని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పార్టీలు ఏదైనా మనమంతా ఒకటేనన్న భావాన్ని నెలకొల్పారు. రాజకీయ నైతిక విలువలు నేటి సమాజంలో రాజకీయాల కోసం శత్రుత్వం పెంచుకోవడం దూ షించుకోవడం తగదని హి తవు పలికారు.

# అంతర్గాం మండలంలో బీసీ బంద్ విజయవంతం..

**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండలంలో బీసీ సంఘాలు పిలుపునిచ్చిన బంద్ విజయవంతంగా కొనసాగింది. ఈ బంద్‌కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆదేశాల మేరకు అంతర్గం మండల కేంద్రంలో బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు బోడకుంట సుభాష్ మాట్లాడుతూ 'బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న రాజకీయ ఆటను ప్రజలు గమనిస్తున్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి,ఆ వాగ్దానం నెరవేర్చకుండా మాటతప్పిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు'అన్నారు. మాట్లాడుతూ 'ప్రజాస్వామ్య వ్యవస్థను అవమాన పరుస్తూ బీసీలను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధారణమై పోయింది. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను తక్షణం అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభా ష్, ఆలకుంట మల్లేష్, గొల్లూరి పురుషోత్తం,ఆవుల విజయ్‌పాల్, బాలసాని సత్యంగౌడ్, మాడ ప్రభాకర్‌రెడ్డి, మీడివెల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పునరుద్ధరణ మహోత్సవాలు..



గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ఐ.బి.కాలనీలోని శ్రీవిఘ్నేశ్వర-భక్తాంజనేయస్వామి ఆలయ పునరుద్ధరణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ దాతలు ఈ కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు అంబటి సరోజిని-మల్లికార్జునరావు కుమారుడు-కోడలు ఆర్చన-సంతోష్‌రావు అంబటి దంపతులు, ఆలయ నిర్వాహకులు, ఐ.బి.కాలనీ భక్తులు, ప్రజల ఆధ్వర్యంలో ఈ వేడుకలు విశేష భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతతో సాగాయి. మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా శనివారం మన్యుసూక్త సంపుటి హెూమం, హనుమాన్ మూలమంత్ర హెూమం, సుందరకాండ పారాయణ ముగింపు, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా చేపట్టాయి. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. ఆలయ నిర్వాహకులు, ఐ.బి.కాలనీ ప్రజలు,భక్తులు 26 సంవత్సరాల చరిత్ర గల శక్తివంతమైన ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆర్చన-సంతోష్‌రావు అంబటి వారి తల్లిదండ్రుల పేరున నూతన రూపంలో పునరుద్ధరించడం పట్ల మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఆర్చన-సంతోష్‌రావు అంబటి దంపతులు, సింగరేణి కార్మికుడి కుమారుడిగా ఐ.బి. కాలనీలో జన్మించి పెరిగిన మేము, ప్రతిరోజూ స్వామివారికి నిత్యపూజలు నిర్వహిస్తూ వచ్చామన్నారు. ఈ ఆలయాన్ని భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా చేయాలనే సంకల్పంతో స్వంత వ్యయంతో పునరుద్ధరించామన్నారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఆలయ అర్చకులు, నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులతో పాటు ముఖ్యఅతిథులుగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి-ఠాకూర్,సింగరేణి జీఎం లలిత్‌కుమార్, ట్రాఫిక్ ఏసీపీ సీహెచ్.శ్రీనివాస్, ఏసీపీ మడత రమేష్, సీఐ ఇంద్రసేనరెడ్డి,రాజేశ్వర్‌రావు,ఎస్ఐలు, కందుల పోచం-సంధ్యారాణి, సోమరపు లావణ్య-అరుణ్ దంపతులు, కౌశిక్ లత-హరి,ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరశర్మ, శ్రీరాంబట్ల శివశర్మ,పీచర శ్రీనివాస్, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, గంట రవి, కొట్టె నరేష్, గంప శ్రీను, పల్లెర్ల సత్యనారాయణ, కూడికాల కృష్ణ, కె.సంపత్‌రెడ్డి, ఏ.కొండల్‌రెడ్డి, బూర్ల రమేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందారు.



# బడ్జెట్‌పై అధికారులతో ఎంపిడివో సమావేశం

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిడివో సత్తయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 2026 - 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామి పథకం కార్మిక బడ్జెట్‌ను తయారు చేయడం కోసం, కొత్త పనులను అమలులోకి తేవడం కోసం ఈ గ్రామసభలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికను గతంలో పంపించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అదనంగా బడ్జెట్‌ను మంజూరు చేసిందన్నారు. ఆ సంవత్సరానికి సంబంధించిన జీపిడిపి యాక్షన్ ప్లాన్‌ను సవరించి తిరిగి పంపించడం జరిగిందన్నారు. సమావేశానికి హాజరైన వారందరూ ఏకగ్రీవంగా ఈ బడ్జెట్‌ను ఆమోదించి పై అధికారులకు పంపించాలని కోరారు. ఈ గ్రామసభలో ఏపివో కొమరయ్య, ఉపాధి హామి ఇంజనీయర్ రాజు, సాంకేతిక సహాయకుడు ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ కోనేటి నరేష్, కార్మికులు, గ్రామసభ సభ్యులు హాజరయ్యారు.





# ఎల్లారెడ్డిపేట మండలంలో బిసి బంద్ విజయవంతం

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18, (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసి పిలుపుమేరకు మండలంలో ఎల్లారెడ్డిపేట బిసి జేఏసి ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బందు విజయవంతమైంది. హోటల్లు, వర్తక వ్యాపార సంస్థలు, పాన్ షాపులు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బిసి జేఏసి నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కిషన్‌దాస్‌పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బెల్ కొట్టి విద్యార్థులకు బంద్ పిలుపునిచ్చారు. బిసి బంద్‌లో బిసి జేఏసి మండల కన్వీనర్ బండారి బాల్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహారి, ఎరమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్, షేక్ సాహెబ్, దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, నందికిషన్‌లు, గ్రామ మున్నూర్‌కాపు సంఘ్య అధ్యక్షులు చొక్కి కైలాసం, మాజీ సర్పంచ్ ముక్క శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, చెన్ని బాబు, మండల రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు పాల్గొన్నారు.